**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 26 నవంబర్, 2021.

# ఫైనాన్స్ కమీషన్ నిధులను విద్యుత్ ఛార్జీలకు ఏకపక్షంగా బదలాయించే చర్యలు ఆపాలి పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలి.

కొత్త పంచాయతీలు కొలువుతీరాయి కానీ నిధులు లేక అల్లాడుతున్నాయి. రాష్ట్రంలో అత్యధిక పంచాయతీలలో రోడ్లు, మురికికాలువలు, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు దెబ్బతిన్నాయి. ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పంచాయతీల్లో ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు, మొత్తం పంచాయతీ బోర్డులకు నిధులు, అధికారాలు లేక కొట్టుమిట్టాడుతున్నాయి. పంచాయతీలను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు.

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 14,15వ ఆర్థిక సంఘం గ్రాంట్లను రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా విద్యుత్ తదితర పద్దులకు బదలాయించింది. పారిశుద్ధ్య సామాగ్రి, వీధిలైట్లు రిపేర్లకు కనీస నిధులు లేక పంచాయతీలు నిర్వీర్యమయ్యాయి. ఈ స్థితిలో 73,74 రాజ్యాంగ సవరణ, రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్ర బడ్జెట్ నుండి నిధులను పంచాయతీలకు బదలాయించకపోవడం పోయి పంచాయతీలకు చెందాల్సిన నిధులను కూడా బదలాయించడం శోచనీయం. స్థానిక సంస్థల విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే భరించాలి. ఫైనాన్స్ కమీషన్ నిధులను పంచాయతీలకు ఇవ్వాలి. గ్రామాల్లో కనీస పౌర సదుపాయాలను కల్పించి ప్రజారోగ్యాన్ని కాపాడాలి.

ఇప్పటికే పలు ప్రాంతాల్లో పంచాయతీల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం ఏకపక్షంగా చేసిన నిధుల బదలాయింపును వ్యతిరేకిస్తూ, పంచాయతీలకే నిధులు కేటాయించాలని కోరుతూ ఆందోళన చేస్తున్నారు. ఈ ఆందోళనకు సిపిఐ(యం) సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిధుల కేటాయింపుకు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి